

# నా ఒలింపిక్ కల

శ్రీ దామా గోవిందరావు

పెట్టబోయే "ఆంధ్రా ఫుట్ బాల్ లీగ్" పందేల్లో మేమంతా "లీగ్ ఛాంపియన్స్" ఐపోవాలని పట్టుదలగా ప్రాక్టీసు చేస్తూ వున్నాం. మేమంతా ఆంధ్రా ఫుట్ బాల్ జట్టువాళ్ళం. మాలోనూ చురుగ్గా పరుగెత్తే వాళ్ళూ చలాకీగా ఆడేవాళ్ళూ యెదుట మనిషిని నిలబెట్టి బంతి తీసుకొనే వాళ్లూ సూక్ష్మంగా బంతినెట్టుకుపోయి గోలుచేసే వాళ్లూ అందరూ హేమా హేమీలంతా వున్నారు కానీ ఏంలాభం? ఎవ్వడిస్తాడీ బంతి ఆటగాళ్ళకు ప్రోత్సాహం?

మేమంతా సాయంత్రానికల్లా ఫీల్డుకు చేరుకొంటూ పట్టుదలగా లంగోటాలుకట్టి మరీ రెండుగంటలూ ఏకబిగిని ఫీల్డంతా దున్నేసే వాళ్ళం అరబ్బీ గుఱ్ఱాలమోస్తరు. ఆట అయిపోయినతరువాత అందరమూ ఒకచోటికి చేరుకొని కులాసాగా నవ్వుకొంటూ కబుర్లు చెప్పుకొంటూ సిగరెట్లు వూదుకొంటూ నిజానికి ఆంధ్రదేశపు జట్టుతో మరేదేశపు జట్టయినా పోటీచేసి నెగ్గలేదని మా ఆంధ్ర దేశపు ప్రతిభను వేనోళ్ళ పొగడుకొనే వాళ్ళం.

నాకుమాత్రం ధృడమే. ప్రక్క చింత చెట్టుమీద కుసూరు మంటూవున్నా ఆంధ్రి సౌభాగ్యలక్ష్మి "వీళ్ళు తథాస్తుగాళ్ళే, వీళ్ళు తథాస్తుగాళ్ళే" అంటూ కిలకిలానవ్వుతూ వున్నట్లూ ఆ హోరుగాలి తాకిడికి ఆ చెట్లు యిస్తున్నా ధ్వనినిబట్టి భావించేవాణ్ణి.

ఆరోజు ఆదివారం. ఆడీ ఆడీ వచ్చిన మనిషిని తలారాస్నానంచేసి తృప్తిగా భోజనం చేసి ఆ వాలుకుర్చీలోకూర్చొని ప్రక్కనున్నా ఇంగ్లీషు టెక్స్టుబుక్కు పైకితీశాను. కిటికీలలో నించీ చల్లని మలయమారుతం వీస్తూ వుంది. నీకూ నాకూ చదువేనా? అన్నట్లు క్రింది రెప్ప పైరెప్పా ఢీకొన్నాయి.

అది కరాచీ ఎయిర్ డ్రోము (Air Drome)

కొంచెం ముసిల్దయినా మొహం చక్కగా వుంటుంది. చేరెడు కళ్లూ బారెడు జెంట్రు కలూ తలకో ధగధగ మెరిసిపోయే కిరీటం. కట్టుకొన్నాది ఖద్దరుచీర కుడిచేతిలో బళ్ళెం యెడమచేతిలో ఓ సంచీ దానిమీద ఆంధ్ర దేశపు చిత్రపటం. రెండుచేతులకూ పూర్వ కాలపు నల్లగాజులూ కాళ్ళకు త్రాచు పాములలావుండే అందెలు నొష్టని బంగారు చంద్రవంక. ఆమె చరచరా నడిచివచ్చి "ఎక్కండోయ్ ఆంధ్రి వీరులూ జయము మీదేలే పొండి" అంది. మేమందరమూ ఆమెకు సాష్టాంగపడి నమస్కరించి చిరునవ్వు నవ్వుతూ లేచి విమానంయెక్కాం. నాగేశ్వరరావుగారూ రంగాగారూ గిరిగారూ రామదాసు పంతులుగారూ ఇంకా ఇంకా ప్రముఖులంతా తెల్ల టోపీలు పైకెత్తి, జై ఆంధ్రిమాతకూ జై! అంటూ సాగనంపారు. మేమంతా చిరునవ్వు నవ్వుతూ అందరికీ నమస్కరించాం.

విమానం రివ్వుమంటూ మేఘాల్తో మిళిత మై వెళ్ళిపోతూవుంది. నేను మా త్రం మా రాముణ్ణి గట్టిగా పట్టుకొని "జోరు తగ్గించు జోరు తగ్గించు" అన్నాను డ్రైవరుతో. మూడోరోజు సాయంత్రానికల్లా విమానం బెర్లిన్ చేరుకుంది. పల్లుతో ముఖల్లలు సష్టయి లేదు. రెండు రోజులపూటా అన్నం లేదు. ఒకాళ్ళిజేబులోనూ సరైన సిగరెట్ ముక్క లేదు. ఒకడినొకడానుకొని రాముడూ సీతా అరణ్యవాసం వెళ్ళినట్లు వుంది.

మేము బెర్లిన్ ఎయిర్ డ్రోము చేరేటప్పటి కల్లా సుభాష్ చంద్రబోసుగారూ ఇంకా అక్కడ విద్యనభ్యసిస్తూవున్నా హిందూ విద్యార్థులూ వచ్చి మాకు స్వాగతమిచ్చారు. అందరూ జై ఆంధ్రి సౌభాగ్యలక్ష్మికీ జై! అంటూ అరిచారు.

మేము "డిలఫుట్" హోటలలో బసచేశాం. హోటలు యజమాని కొద్దిగా ఘరానా మనిషిలా కన్పించాడు. బహుశా నేను అతగాణ్ణి మావూళ్ళోనే చూచినట్లు జ్ఞాపకం. వంగతోటా, ఆ మలుపుచాయలు. నిజం.నిజం. ఓసారి పిట్టల్ని గురిచూసి ప్రేలుస్తూవుంటే ఎందుకండీ జీవహింస పాపం అంటూ దబాయించేను గూడాను. లేకపోతే అన్నీ ఒకేటే మొహాలు. ఆనవాలుపట్టడానికి శక్యం గాకపోతుంటేను. కాకపోతే మేము శుద్ధ కొణామణి, దంపుడుబియ్యంలోనే పంటు

సాగించాలంటే వురిమురిమి చూశాడెందుకు చెప్మా!

మరుచటిదినం అంతా యూనిఫారంలో బయలుదేరాం ఒలింపిక్ పందేలకు. అందరం శుద్ధ ఖద్దరు, బిళ్ళగోచీ పంచి కట్లూ, బెంగాలీ ఆహారాలూ, పువ్వులపువ్వుల కండువాలు వల్లె వాటుగా వేసుకొని.

రోడ్లవెంట నడిచిపోతూవుంటే ఆవిశాలమైన రోడ్లూ సిరీ సంపదల్తో తూగులాడే దివ్య భవనాలూ; వెళ్ళేవిద్యుత్ శక్తిశకటాలూ వచ్చే విద్యుత్ శక్తి శకటాలూ చడీ చప్పుడూ లేని కార్లూ రివ్వుమంటూ గాలిలోతిరిగే విమానాలూ రోడ్లమధ్య నిల్చి చేతులూపే పోలీసులూ చిత్రవిచిత్రంగావుంది. మనదేశంలోవుండే కుంటి గ్రుడ్డివాళ్లు అచ్చట కనిపించరు. బిచ్చగాండ్రసలే లేరు. ఎవర్ని చూదామన్నా ఒకటే వేషం చేతిలో తుపాకీ. ఆడమగ భేదం లేదు. స్త్రీలు పొట్టి గౌన్లతో కత్తిరింపు జుట్లతో వొయ్యారంగా పురుషుల చేతులు పట్టుకుని నడిచిపోతూ వుంటారు. ఆడవాళ్ళూ వుద్యోగాలు చేస్తారట. ప్రతి కుఱ్ఱవాణ్ణి చూదామన్నా చేతిలో తుపాకీ ఒకచేతితో పుస్తకాలూ పట్టుకొని బడికి పోతూవుంటాడు. హోటళ్ళు దేవేంద్ర భవనాలు. ఇసుకవేస్తే రాలకుండా జనం వుంటారు. తుదకు సోమరిపోతు నొకణ్ణైనా చూదామంటే కన్పించడు. ఎవరిపనిలో వాళ్లు నిమగ్నులై వుంటారు.

ఇంతకీ ఎవడినిచూసినా ప్రత్యక్షయముడు! ఒకచేతిలో తుపాకి వెనకో సంచీ. అంతా భయంకరం. అధికంగా ఎవడితో మాట్లాడినా ప్రేల్చివేయగలడేమో నని భయంవేసింది గాని నాకుమాత్రం ధైర్యమే. "ఆ, కారణం లేకుండా కొడ్తారా"అనీ. కానీ ఏమో కొడితే మట్టుకు మేంపామాన్యులమా,మాకూవున్నాయి పాథవాలు. అట్టే యువడేనా గడుసుదనం చూపించా డంటే పైకండువా హడిపికను వురివేసి అటూహాడూ ఇటూహాడూ పట్టుకులాగేమంటే యెంతటివాడేనా ఇవుళ్ళీ మంచి నీళ్ళడక్కుండా చస్తాడు. మాదిఅంతా శాంతి సమరం.

అంతా ప్రవేశించాం ఒలింపిక్ ఆవరణ లోనికి. ఎటుచూసినా రెండుమైళ్ళ లెక్కని గుండ్రని చప్టాగ్యాలరీ. మధ్య అక్కడక్కడా లోనికి ప్రవేశించడానికీ బయటకు వెళ్లి పోడానికీ సింహద్వారాలు. ఆవరణ మధ్య నున్నని పచ్చిక బయలూ చుట్టూ తీగలూ అంతా మహా అద్భుతంగా కన్పించింది మేమంతా ఓచోట ఆటలు కనిపించేట్లు దగ్గరగా కూర్చున్నాము.

రోజూ ఫుట్ బాలు పందేలు జరుగుతూ వున్నాయి. ఇంగ్లాండ్ ఆస్ట్రేలియా అమెరికా ఆఫ్రికా ఫ్రాన్స్ రష్యా మొదలైన దేశాలన్నీ పాల్గొంటూ వచ్చేయి. మా పేరసలే పిలువ లేదు. రెండు మూడు రోజు లాలసించేం. నాలుగోరోజు వాళ్ళు పిలవకపోయినా ఖచ్చితంగా వెళ్ళి యెవరితోనైనా ఆడాలను కొన్నాం.

నాలుగోరోజు జపాన్ జెకోస్లోవేకియాకు పోటీజరిగి డ్రాతో ముగిసింది. మేమందరమూ పంచెలు యెగ్గట్టి నడుముకు కండువాలు బిగించి తీగె తాపడాలు దూకి రంగంలోనికి ప్రవేశించేము. అక్కడక్కడావున్నా పోలీసు లదమాయించేరు. మేం జంకకుండా పదకొండు గరమూ వెళ్ళి పొసిషన్సులో నిలబడ్డాము.

అందరూ స్తబ్ధులయిపోయారు.

ప్రజలలో కలకలం బయలుదేరింది. యువతులందరూ ఆశ్చర్యపోయి యేం జరుగుతుందో వినాలని కుతూహలంగా వున్నారు. సార్జెంట్లూ ఘరానా మనుష్యులూ అందరూ వచ్చి "వెకేట్ ది ఫీల్డు! వెకేట్ ది ఫీల్డు" అంటూ అరిచారు. మేం లక్ష్యంచేయలేదు. కొంతసేపటికి ఐదుగురు రిచ్ స్ట్రాగ్ సభ్యులు నల్లని సూట్లూ వాళ్లూ వచ్చి "వెకేట్ ది ఫీలు ఎందుకొచ్చే రబ్బాయిలూ మీది ఏదేశం మీ కేంపనీ ఆట స్థలంలో ప్రవేశించడానికి ?"అని అన్నారు. "మేము మాది ఆంధ్రదేశం! ఏదేశం


వ్యర్థము—

చిత్తశుద్ధిలేని శివపూజలు
గర్భశుద్ధిలేని అశ్వత్థ ప్రదక్షిణాలు — వ్యర్థము

కాని చాలమంది యీ మార్గములబడి అదే ప్రయత్నించడము మన మెరుగుదుము.

అసలు 'కిటుకు' యెక్కడవున్నదో తెలిసికోవాలి. స్త్రీగర్భగోళము యెటువంటి రుగ్మతలను గాని—క్రిములకుగాని తావీయకుండ ఉండడములో ఉన్నది. మాతృ హృదయము సంతృప్తి నందుటకు అవసరమగు పరిస్థితి. అనారోగ్యతకు లోనైన స్త్రీలు అభాగినులట్లు వాపోవ నవసరము లేదు. గర్భాశయ రోగముల నివారించుటకు,—సమయానికై పొంచియుండే రోగములను అడ్డుటకు—మాతృసంతృప్తి హేతువగు సంతాన సంతోషమునకు రాజమార్గము "లోధ్ర" సేవనము. "లోధ్ర" ప్రతియింటను సేవింపబడుటకు కారణము దాని ప్రాశస్త్యము గుర్తింపబడుటయె.

స్త్రీల వాంఛాసాఫల్యతకు
ఆరోగ్య జీవనమునకు లోధ్ర

కేసరీ కుటీరం, ఎగ్మూరు, మద్రాసునను అన్ని షాపులలోను లోధ్ర దొరకును.

## చిత్రకారుని చిత్ర వనకుసుమాలు.



ఒక పాశ్చాత్య చిత్రకారుడు తన చిత్రవనములో యీ నాయక కుసుమాలను మొలపించాడు. ఈ పుష్పాల పేర్లు మేగ్డోనాల్డు, బాల్డివిన్, లాయడ్ జార్జి, చర్చిల్.

వాళ్ళనయినా మాతో పోటీచేసి మమ్మల్ని గెల్చుకుపొమ్మనండి" అంటూ సింహనాదం చేశాం. అందరూ ఆశ్చర్యపోయారు. యువతుల ఆవరణలోనించి కిలకిలా నవ్వులు వినిపించేయి. చేతిరుమాళ్ళు వూపేవారూ చేతులెత్తి అభినందించేవారు మమ్మల్ని వేనోళ్ళ పొగిడారు.

ఆ ఐదుగురు సభ్యులూ వెళ్ళి ఎదురుగుండా ఓఅలంకరించిన ఆసనంలోకూర్చున్నా పెద్దమనిషితో చెప్తున్నారు. ఆయనకోపిగా లేచివచ్చి మీరెవరు ? అంటూ ప్రశ్నించాడు. గంభీరమైన ముఖమూ ముక్కుదగ్గరగావున్నా కొద్ది పెంచి కట్ మీసాలు ఒకవంపుకు కనుబొమలంటా దుర్విన్రకావూచూసి, మారాముడి చెవిలో హిట్లర్రా చచ్చేం" అన్నాను. మావాళ్ళందరూ నేనే శాస్త్ర వాగ్ధాటిగలవాణ్ణి గనుక ముందుకుతోసేరు.

"ఎవరు మీరు" అన్నాడు మళ్ళీ గంభీరంగా.

"మేం ఆంధ్రులం" అన్నాను గట్టిగా.

"మీ దేశం ?" అన్నాడు.

"ఆంధ్రదేశం" అన్నాను.

"యీ పేరెక్కడా విన్లేదే" అన్నాడు ఆకాశంవైపు చూస్తూ.

"మీరు చెవుల్లేవేమో, అటు అరవదేశం ఇటు ఓఢ్రదేశం పైన నిజాం క్రింద బంగాళాఖాతం. మధ్యదేశం మాది ఆంధ్రదేశం" అన్నాను భీకరంగా.

"మీ దేశంచూడగా నాగరికతా దేశంలాగుంది. మీ ప్రసిద్ధి మేం ఎచ్చటా విన్లేదే !" అన్నాడు.

"చాల్లే వూరుకోండి. మా ప్రసిద్ధి మీరు విన్లేదంటూ వున్నారు అమృతాంజనం మాదేశీయుల్దికాదా ? లోద్రాఫర్ లేడీస్ మాదేశంలో పుట్టలేదా ? మీ ఆగ్రా కెమెరాలు మాదేశంలో అమ్మకం అవడంలేదా? మాఆంధ్ర పత్రికలో మీరు కడపటి వార్తలు విన్లేదా ? మీ ఫొటో మా చిత్రగుప్త చిత్రాలో ఎక్కలేదా ఇంకేం ప్రసిద్ధి కావాలి ?" అన్నాను ఉత్సాహంగా.

"చూస్తే అఖండుల్లా గున్నారు మీరే పందేల్లో నెగ్గారు ?" అన్నాడు.

"అలా అనండి చెబుతాం వ్రేలు మణచి. సౌత్ ఇండియా: కాకినాడ కబీరు కప్, వైజాగ్ గోల్డు కప్, ఏలూరు సైద్ హమిద్, మదరాసు జట్ప్రోల్ కప్" అన్నాను ధాటీగా.

"మద్రాస్ ఓ" అన్నాడు పెదవి విరచి. "మీ జట్టు ప్రవేశ రుసుము చెల్లించిందా" అన్నాడు అనుమానిస్తూ.

"చెల్లించినట్టే భావించాం" అన్నాను తొణక్కుండా.

"ఐతే ఆంధ్ర వీరులూ మీరే విదేశ పోటీల్లో నెగ్గారు ?" అన్నాడు.

"పోటీల్లో నెగ్గడానికి ప్రవేశ ముంటేనా ?" అన్నాను.

"అయితే మిమ్మల్ని ప్రోత్సహించే వాళ్లెవరూ లేకా" అన్నాడు.

"లేరండీ లేరు. మా దేశంలో లీగ్ అన్నదే లేదు. అడిగేవాడు కనికరించే వాడు అసలే లేరు. భాగ్యవంతులు బంగారపు అగ్నికంలో పడిపోయారు; జమిందారులు శాసన సభలకు పోకొంటూ వున్నారు. ప్రెస్ ఎడిటర్లు ప్రేమకథల్ని జట్టీపడుతూ వున్నారు. వుద్యోగులు నిరుద్యోగులైన తమ కొడుకులకు మేనళ్ళులకు మనవళ్ళుకూ వుద్యోగం సంపాదించుకొనే ఫక్కిని విశ్వప్రయత్నాల్లో మునిగివున్నారు. రైతులు శిస్తులకోసం సంవత్సరానికో యెకరం తాకట్టు పెట్టుకుంటున్నారు. మార్వాడీ సమాజం ఎక్కువై పోయింది. కార్మికుల కడుపుమంట ఎక్కువై పోయింది. ఇంకెవరండీ మమ్మల్ని ప్రోత్సహించేదీ ?" అన్నాను.

"ఆయతే మీవాళ్ళందరూ కుక్షింభరులన్నమాట" అని అన్నాడు.

"కుక్షింభరులేమండీ. మావాళ్ళంతా దేశభక్తులు! గాంధీ గారికి మూడో భుజాలు. కుక్షినింపుకుని కిన్నెరసాని పాటలుపాడుకొంటేనే గాని అరుగదు. పనిలేకపోతే అంబోతుల్లా ఒకణ్ణొకడు పత్రికల్లో యేకుకొంటారు. ఒకడు పైకి వస్తూ వున్నాడంటే రెండోవాడు కంటికి అంగుళంన్నర మేకుల కోసం తహతహ లాడిపోతాడు. మతసభలూ సన్యాసిసభలూ అంటే చెవి కోసుకొంటారు. పౌరుషానికా కదుం విడిచి ఏకుతో పొడుచుకునే వీరులు మా ఆంధ్రవీరులు" అన్నాను వున్నయదార్థం కక్కేస్తూ.

"ఇలా చెబుతున్నావబ్బాయి, మీపత్రికలు మిమ్మల్నేం ప్రోత్సహించవూ" అన్నాడు.

"అయ్యా, వున్న దొహటి అయినా విదేశీ సెట్టు పందేలకూ చింతపండు బేరాలకే గాని ఆంధ్ర యువకులంటే పండ్లు కొరుకుతారు. ఆంధ్రప్రతిభ చాటాలని ఒకడికీ లేదు. ఉన్న కోటీశ్వరులకీ కళారాధకులకీ నోటివెంటమాట లేదు. వున్నా ఆ మాటతో అధికారంచెలాంచి చెట్టుకోపక్షిని చేసి విడువాలనే గాని అయ్యో దేశమే, వీడు నావాడే అన్న భ్రాంతి ఒక్కరికీలేదు. మొన్న పర్యటనంచేసి వచ్చిన ఆల్ ఇండియా ఫుట్ బాల్ జట్టులో మా ఆంధ్రుడెవ్వడూ లేడు. ఇప్పుడు పర్యటనం చేసి వచ్చిన హాకీజట్టులో మావాడసలే లేడు. క్రికెట్ జట్లలో మావాడొక్కడూ కన్పించడు. మాకు చేతగాకనా! అందరితో గాకపోయినా అందులో కొద్దిమందికంటే బాగా ఆడగలరు మా వాళ్లు. అటువంటప్పుడు మమ్మల్ని హీనంగా జూసి ఆంధ్రులు వట్టి కందారాయళ్ళా అంటూ మాకు స్థానంలేకుండా అందరూ పర్యటనాలు చేస్తుంటే మా హేమాహేమీ లందరూ నోరెత్తకుండా మాకుత్సాహమివ్వకుండావుంటే మావాళ్ళని నాస్తిగాళ్ళు సరుకులేనివాళ్లు అని అనవలెనా వొద్దా? నిజానికి మాకు సరుకు వున్నా వుపయోగించుకోలేని మూఢులం. మా వాళ్ళకి తెలివీ అధికృతావున్నా తాటాకులు కట్టించుకొనే జలజలా పీర్లు" అన్నాను.

ఇంక హిట్లరు నవ్వాపుకోలేక పకపకా నవ్వాడు. మా వీపులు తట్టుతూ మమ్మల్ని అభినందిస్తూ "ఆంధ్రులూ, నిజానికి మీరు త్యాగశీలురు. ఎవరిముఖాల్లోనూ కనుపించని కళ ఏమిటో మీ ముఖాల్లో తొణుకులాడ్తూ వుంటుంది. స్ఫురద్రూపులు. మీ సంగతి చూడగా ప్రొత్సాహంలేక పాడైపోయినట్లు కనిపిస్తున్నారు. మా దేశంలో వుండి పొండి. మీకు సైనిక శిక్షనేర్పి సైనికోద్యోగాలిస్తాం." అన్నాడు.

"అయ్యా క్షమించండి. మేమూ సైనిక శిక్షంటే వూహలేని అమాయకులం కాము. మా దేశం బాగానే బ్రతికింది. మారాజు శ్రీకృష్ణదేవరాయల శతఘ్నులు రాయచూరు చుద్దుల్లు దుర్గాన్ని ముట్టడించి "ధాంధాం" అంటూ ప్రేలుస్తూవుంటే మీరెక్కడున్నారో మీదేశం ఎలాగుందో" ఆలోచించుకోండి ఐకమత్యం లేక కుక్షింభరులై మావాళ్ళు చివరికీ స్థితి కొచ్చారు. ఇప్పుడేం అప్పుడేం ఎప్పటికైనా మా ఆంధ్ర రక్తం మా శరీరాలలో ప్రతిరక్తనాళంలో నించీ వేడెక్కి జీవ్వమంటూ ప్రవహిస్తూంది" అంటూ పళ్ళు పటపటా కొరికాను.

హిట్లరు ఆశ్చర్యపోయి "అయితే ఆంధ్ర వీరులూ, యీ ఒలింపిక్ పందేలలో మీకు ప్రవేశమిచ్చేం. ఏదీ మీ చాకచక్యము చూపండి" అన్నాడు. మేమందరమూ "జై! హిట్లరు గారికి జై!" అంటూ అరిచాం.

రెండో రాజు మాకూ జపాన్ వారికీ పోటీజరిగింది. ఆరుగోలులతో నెగ్గాం. మూడోరోజు రష్యా నాలుగోరోజు ఫ్రాంసుతో ఆడి గెలుపొంది ఫైనల్సులో ఆల్ ఇంగ్లాండ్ జట్టునుకలిసికొన్నాం. ఆల్ ఇంగ్లాండ్ జట్టుతో మొదటిరోజు సమానమైపోయి రెండోరోజు మూడుగోలులతో నెగ్గాం. ప్రజలందరు మమ్మల్నిగురించి వింతగా చెప్పుకునేవారు. పత్రికలు వేనోళ్ళ పొగడినవి. మమ్మభినందించి రిచ్ స్టాగ్ సభ్యులందరూ ఓ గొప్ప విందుచేశారు. ఆ విందులో హిట్లరు ఆంధ్ర ప్రతిభనుగురించి మాట్లాడాడు. నేను మాట్లాడుతూ జర్మను దేశ ప్రజలు మాకిచ్చిన అఖండ స్వాగతానికి వారికి ఋణపడామని" జవాబిచ్చేను. సంతోషంగా విందు తర్వాత డ్యాన్సు ముగిసింది.

ఆఖరిరోజు సభ్యులందరూ గొప్ప సభ చేశారు. హిట్లరు గారు మమ్మభినందిస్తూ అలంకరించిన ఒలింఫిక్ రజితపాత్రనిస్తూ లారెల్ ఆకులతోచేసిన కిరీటాలు మా శిరసుల మీద వుంచుతూ "జై ఆంధ్రసౌభాగ్యలక్ష్మికీ జై!" అంటూ అరిచారు. మే మందరమూ చిరునవ్వు నవ్వుతూ వారి ఆతిథ్యమును తీసుకొంటూ అందరికీ నమస్కరిస్తూ ఓఅలంకరించిన కారులో కూర్చుని పట్టణమంతాతిరిగి "బెర్లిన్ సెంట్రల్ ఎయిర్ డ్రోమ"చేరుకొన్నాం.

"ఏం చదువు చదివేస్తున్నాడో చూశావా నీ కొడుకు. చెబితే విన్నావుకాదు" అన్నాడు మా నాన్న.

"లెవ్వేమిరా కోప్పడుతూవున్నారు మీ నాన్న" అంది మాఅమ్మ. దిగ్గునలేచాను. ఏదీ విమానం?

